మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 28 - మార్చి - 2025 : పేజీలు 8

## మందలపల్లి శ్రీరంగా బ్రిలియంట్ పాఠశాల వార్షికోత్సవంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి



**గుడిబండ, మార్చి 27,మనంన్యూస్:** గుడిబండ మండలం, పంచాయతీ కేంద్రమైన మందలపల్లిలోని శ్రీ రంగా బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం నిర్వహించిన పాఠశాల 30వ వార్షికోత్సవ వేడుకలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి

మిగతా 2లో

# అభివృద్ధి ఎవరు చేశారో...నీల్లు ఎవరు తెచ్చారో నిలదీయండి



✦ ఆత్మకూరు మండల ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు ✦ తలుపూరులో రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత
✦ ఎయిర్ పోర్టు గురించి ఆందోళన వద్దు ✦ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదన్న ఎమ్మెల్యే సునీత

ఆత్మకూరు మండలంలో ఎవరు అభివృద్ధి చేశారో..ఎవరు నీల్లు తెచ్చారో వైసీపీ నాయకుల్ని ప్రజలు నిలదీసి అడగాలని రాప్తాడ ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం తలుపూరులో నూతన రోడ్డును ఆమె ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతపురం-కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ యాన్స్ స్కూల్ నుంచి తలుపూరు గ్రామం వరకు 1.20కోట్ల నిధులతో నిర్మించిన బిటి, సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రచార సమయంలో రోడ్డు కావాలని అడిగిన విషయాన్ని గుర్తు చేశారు.

**అనంతపురం మార్చి 27 మనంన్యూస్ :** రోడ్డు కచ్చితంగా వేయిస్తామని.. రోడ్డు వేశాకే గ్రామానికి వస్తానని చెప్పానని..ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వేయించినట్టు చెప్పారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల నిధులతో హై మాస్ లైట్స్ కూడా ఏర్పాటు చేసినట్టు వివరించారు. గ్రామాల్లో ఇటీవల వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని..ఇలాంటి వారిని గట్టిగా నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలో ఉండగా ఎలాంటి అభివృద్ధి చేయలేదని.. ఇప్పుడు నాయకులు ఇలా మాట్లాడటం ఏంటని ఆమె గట్టిగా నిలదీయాలన్నారు. గ్రామాల్లో కక్షలు సృష్టించే వారుంటారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మనం చేసిన అభివృద్ధి గురించి చూపించాలన్నారు. మరోవైపు సంక్షేమ పథకాలు రాలేదన్న ఆలోచనమందిలోఉందని..ఎవరూఅపోహాలు పెట్టుకోవద్దని కచ్చితంగా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు వస్తుందని.. మీ భూములు తీసుకుంటారన్న ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం అలాంటి ఆలోచన చేయలేదన్నారు. కలెక్టర్ల సమావేశంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దీనికి గురించి ఎక్కడా చెప్పలేదన్నారు. మీరు ఎవరో చెప్పే పుకార్లు నమ్మవద్దని.. దీనిపై త్వరలోనే కలెక్టర్ ను కలిసి స్పష్టత ఇస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



○ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ఎన్.ఆర్.ఐ హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తా
○ ఎన్ఆర్ఐ విభాగ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్.ఆర్.ఐ హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తానని ఎన్.ఆర్.ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎన్.ఆర్.ఐ విభాగ కోఆర్డినేటర్ గా తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన నిర్వర్తించే ప్రధాన లక్ష్యాల పట్ల ప్రెస్ నోట్ ను విడుదల చేశారు.

**గార్లదిన్నె మార్చి 27 మనంన్యూస్ :** పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యత ఎంతో గౌరవంగా, పెద్ద బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ .ఆర్.ఐ వైఎస్ఆర్సిపి అభిమానులందరిని ఒకే వేదిక పైకి తీసుకొచ్చే అవకాశం తనకు దక్కిందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాలనకు అంతర్జాతీయంగా గొప్ప మద్దతు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేన్నారు. ఇప్పుడు ఆ మద్దతును మరింత సమర్థవంతంగా సమన్వయం చేయడం ఎన్ఆర్ఐ లతో పార్టీకి సుస్థిరమైన సంబంధాన్ని ఏర్పరచడం ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. విదేశాల్లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చక్కటి సమన్వయం కల్పించడం, డిజిటల్ ప్రచారం కార్యక్రమాల ద్వారా పార్టీ అభిప్రాయాన్ని గ్లోబల్ డైస్పోరా వరకు తీసుకెళ్లడం, ప్రతి దేశంలో నమ్మకమైన ఎన్ఆర్ఐ చాప్టర్లు ఏర్పాటు చేసి కార్యకర్తలకు స్పష్టమైన మార్గ నిర్దేశనం కల్పించడం, పార్టీ పాలనలో అమలు చేసిన జనహితమైన సంక్షేమ పథకాలపై ఎన్.ఆర్.ఐ.ల నుంచి అభిప్రాయాలను సూచనలను సేకరించడం, జాతీయ అంతర్జాతీయ వేదికలపై వైయస్సార్సీపీ నాయకత్వాన్ని ప్రతిబింబించేలా ఎన్.ఆర్.ఐలను భాగస్వాములుగా మారుస్తూ వ్యవస్థీకృతంగా ముందుకు తీసుకెళ్లడం వంటి ప్రధాన లక్ష్యాలుగా తన బాధ్యత సాగుతుందన్నారు.బాధ్యతలు న్యాయంగా నిబద్ధతతో నిర్వర్తిస్తూ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా ఎన్.ఆర్.ఐ ల హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి అభిమాని ఈ ప్రయాణంలో నాకు తోడుగా ఉండాలని ఆశిస్తున్నానని ఆలూరు సాంబ శివారెడ్డి తెలిపారు.

### అనంతలోని 50డివిజన్లు, 4పంచాయతీల్లో..

# టీడీపీ జెండా ఎగరాలి

▪ పార్టీ శ్రేణులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు ▪ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి భారీగా సన్నాహాలు

**అనంతపురం మార్చి 27 మనంన్యూస్ ప్రతినిధి :**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 50 మునిసిపల్ డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున టీడీపీ జెండా ఎగరాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ నెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుగనున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరంలోని టీడీపీ ముఖ్య నేతలతో ఫోన్ లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కావడంతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. నగరంలోని 50డివిజన్లు, రూరల్ లోని నాలుగు పంచాయతీల టిడిపి నాయకులు ఈ బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి చోట టీడీపీ జెండా ఎగురవేయాలన్నారు.



ఈ కార్యక్రమాలలో పార్టీలోని కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. దేశ రాజకీయాల్లో టీడీపీకి ఉన్నంత కార్యకర్తల బలం మరే పార్టీకి లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడిందన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున నిర్వహించే కార్యక్రమాల్లో అనంతపురం అర్బన్ నియోజవర్గం రాష్ట్రంలో హైలెట్ గా నిలవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దేశం నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

# ఇఫ్తార్ విందుతోస్నేహ బంధాలు మెరుగు

## సర్పంచ్ ఉరాల కుమార్



**శెట్టూరు మార్చి 27 మనంన్యూస్** : ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలమధ్యస్నేహ సంబంధాలు మెరుగై పరమత సహనం ఏర్పడుతుందని సర్పంచ్ ఉరాల కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక మసీదు వద్ద పవిత్ర రంజాన్ ఉపవాసాలు ఆచరిస్తున్న ముస్లింలకు గురువారం రాత్రి సర్పంచ్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ముస్లింలు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలోముస్లిం పెద్దలతో పాటుసర్పంచ్పాల్గొన్నారు. అల్లాహ్ దయ అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం లోముస్లిం సహోదరులు కఠోర ఉపవాసం తోపాటుభక్తి శ్రద్ధలతోఉండటం విశేషమన్నారు. అనంతరం విందులో సర్పంచ్ ఉరలా కుమార్ తో పాటు ముస్లిం సోదరులు టీడీపీ నాయకులుపాల్గొన్నారు.

# మాతృశ్రీ వృద్ధ ఆశ్రమంలో వస్తువులు వితరణ




**ఆమడగూరు మార్చి27 మనంన్యూస్** : తనకల్లు. మండలంనాయిని చెరువుపల్లి గ్రామానికి చెందినకొండ్ల వెంకటరమణ కొండ్ల జయమ్మ పుత్రులు కొండ్ల మంజునాథ్ కొండ్ల చంద్రమోహన్ లు అమడగూరు మండలంలోని మాతృశ్రీ వృధాశ్రమానికి ఉగాది పండుగ సందర్భంగా ఒకనెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది రాష్ట్రంలో,వెనుకబడిన జిల్లా ఉమ్మడి అనంతపురం. అందులోనూ తనకల్లు మండలం మరియు దాని చుట్టుపక్కల మండలాలు అత్యంత వెనుకబడిన మండలాలుగా గుర్తింపు అలాంటి ఏరియాలో పుట్టి ఎంతో ఉన్నతస్థాయికి చేరుకొని తన ప్రాంతం తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే తపనతో మనదేశం పేరుతో పార్టీనిస్థాపించి పార్టీ తరపున మున్ముందు మరెన్నో కార్యక్రమం లు చేపడతామని పార్టీ అధినేత కొండ్ల చంద్రమోహన్ తెలియచేసారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ్ జ్యోతి మాట్లాడుతూ మాకు ఈ సహాయం చేసినందుకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి వృద్ధుల తరఫున ఆశ్రమం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# పట్టుబడిన వాహన యజమానులు స్టేషన్లో సంప్రదించండి

**బెలుగుప్ప మార్చి 27 మనంన్యూస్ :** పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 119/2021 కేసులో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన టాటా ఇండికా ఫోర్ వీలర్ నంబర్ KA 04AC1539 యొక్క యజమాని అయిన పి .నారాయణస్వామి బాశేటిహళ్లి గ్రామం దొడ్బల్లాపూర్ తాలూకా కర్ణాటక రాష్ట్రం అలాగే క్రైమ్ నెంబర్ 57 / 20 21 కేసులో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన సూపర్ క్యారీ ఫోర్ వీలర్ నెంబర్ KA 16d 7175 యొక్క యజమాని అయిన సిటి. రవికుమార్ దేవసముద్ర గ్రామం మాల్కమ్మూరు తాలూకా కర్ణాటక రాష్ట్రం వీరు ఇరువురు అడ్రస్ లో లేనందున వీరు బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో 20 రోజుల లోపల సంప్రదించవలసిందిగా తెలపడం అయినది లేనిచో పైన తెలిపిన వాహనాలను బహిరంగ వేలం వేయబడునని ఎస్ఐ శివ తెలిపారు



# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది

## మెడికల్ క్యాంపు లను విజయవంతం చేయండి – మంత్రి నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు



**ధర్మవరం మార్చి 27 మనం న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ సహకారంతో నియోజకవర్గంలోని ముదిగుబ్బ, తాడిమర్రి, బత్తలపల్లి మండలాల్లో ఏప్రిల్ 7, 8, 9 తేదీల్లో మెడికల్ క్యాంపులు జరుగునని మంత్రి నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు తెలిపారు. ఈ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించేందుకు గురు వారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల తో పాటు ఇతర ఆరోగ్య సేవా సిబ్బంది హాజరై ఈ మెడికల్ క్యాంప్ నిర్వహణకు అవసరమైన సమగ్ర ప్రణాళికపై చర్చించారు. క్యాంప్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది సమీకరణ, లాజిస్టిక్స్ తదితర అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ల సంకల్పంతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందన్నారు. ఈ మెడికల్ క్యాంపుల ద్వారా అనేక మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అలాగే ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల పాత్ర కీలకమైనదని, వారు గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, మంత్రి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మందలపల్లి శ్రీరంగా బ్రిలియంట్ పాఠశాల వార్షికోత్సవంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి

మొదటిపేజీ తరువాయి...

ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ అమరాపురం ఎంపీడీఓ రామారావు, స్థానిక సర్పంచ్ అశ్వర్థ, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘువీరా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యనందించేందుకు పాఠశాల యాజమాన్యం తమవంతు బాధ్యతగా పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తమ పిల్లలకు తల్లి తండ్రులు తరగని సంపాదన అందించడమంటే విద్యభివృద్ధికు చేయూత నివ్వడం ఒక్కటి మాత్రమేనన్నారు. మనం భవిష్యత్ లో ఎంత సంపాదించినను సమయం కలసి రాకపోతే కష్టనష్టాలు రావడం సహజమేనన్నారు. కానీ మన పిల్లలకు మంచి ఉన్నత చదువులు కోసం పాటుపడితే మాత్రం తమ పిల్లలకు వారికి తాము ఇచ్చే తరగని సంపద విద్య ఒక్కటేనన్నారు. విద్యాతోనే మనం ఏమైనా సాధించవచ్చని ఆయన విద్యకు ఉన్న విలువలు గురించి స్పష్టంగా వివరించారు. తమ ఆహ్వానం మన్నించి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరైన సందర్భంగా శ్రీ రంగా బ్రిలియంట్ పాఠశాల యాజమాన్యం మందలపల్లి నాగరాజు, పాఠశాల బృందం పెద్దాయనతో పాటు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ లకు శాలువాకప్పి పూల హారంవేసి, మెమోంటో నందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లితండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గొట్లూరులో తడి, పొడి చెత్త నిర్వహణపై శిక్షణ

## – సందర్శించిన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు




**ధర్మవరం మార్చి 27 మనం న్యూస్:** ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలోఎస్. డబ్ల్యూ.పి.సి. షెడ్‌లో గత నాలుగు రోజులుగా తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం మంత్రి నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు సందర్శించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిక్షణలో పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, గ్రామ స్థాయిలో పని చేసే ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయబడింది. శిక్షణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, సేంద్రీయ ఎరువుల తయారీ, పునర్వినియోగ పరచగల వస్తువుల వర్గీకరణ, వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ విధానాలపై అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత, పరిశుభ్రత పెంపు చర్యలు, వ్యర్థాల వర్గీకరణ అంశాలపై ప్రసంగించారు. ప్రజలు తమ ప్రాంతాలనుశుభ్రంగాఉంచుకోవడంద్వారా ఆరోగ్య కరమైన జీవనం పొందవచ్చన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామ పంచాయతీ, స్థానిక ప్రభుత్వ సంస్థలు,పర్యావరణనిపుణుల సహకారంతో విజ యవంతంగా ముగియడం సంతోష దా యక మన్నారు. పర్యావరణపరిరక్షణలోభాగంగా ప్రజలు తమరోజువారీవ్యర్థాలనువర్గీకరించి, సమ ర్థంగా నిర్వహించాలని హరీష్ బాబు పిలుపు నిచ్చారు .గ్రామసర్పంచ్‌పిట్టానరసమ్మ, పంచాయతీ కార్య దర్శులు, హరిత రాయబారులు, గ్రామ స్థాయిలో పని చేసే ఇతర అధికారులు, ధర్మవరం రూరల్ బీజేపీఅధ్యక్షులుచంద్రశేఖర్,నాయకులు గొట్లూరు అనిల్,కురుమునారాయణ,సాగునీటిసంఘం ఉపా ధ్యక్షులుకట్టుబడివెంకటేష్,నాయకులురాజు, సుబ్బ రాయుడు, రామకృష్ణ, తలారి అంజి పాల్గొన్నారు.




# ఈ నెల 31 లోపల ఈకేవైసి పూర్తి చేయాలి



**హిందూపురం మార్చి 27 (మనం న్యూస్):** స్థానిక తహశీల్దార్ వెంకటేశు లు హిందూపురం మండలంలోని చౌక దుకాణాల షాప్ డీలర్లు మరియు యండుయూ ఆపరేటర్స్ కు సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 31వ తేదీ లోపల పెండింగ్‌లో వున్న ఈకేవైసి యూనిట్లు పూర్తి చేయాని తెలిపారు. ప్రతి యఫ్. సి డీలర్ దగ్గర యఫ్‌పి షాప్ కు సంబం దించిన పెండింగ్ లిస్ట్ ఉందని, కార్డుదారులు సంబందించిన షాప్ లకు వెళ్లి ఇకెవైసి చేయించుకోవాలని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యుటీ తహశీల్దార్ ఆరతి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమర్ డీలర్లు తది తరులు పాల్గొనడం జరిగింది.

# చేనేత కార్మికుల ఉచిత విద్యుత్.. జీవో విడుదల

**అనంతపురం మార్చి 27 మనంన్యూస్ ప్రతినిధి** : ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం లభించడం విధితమే. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు గురువారం జారీ అయ్యాయి. చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అమలు కానుంది. ఈ పథకం క్రింద 93 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. చేనేత మాగ్గాలకే కాక 500 యూనిట్లు వరకు 10,534 పవర్ లూమ్స్ (మర మగ్గాలు) కు కూడా ఉచిత విద్యుత్ అమలు కానుంది. ఇందుకోసం సంవత్సరానికి రు. 125 కోట్లు బడ్జెట్ అవసరమవుతుంది. ఈమేరకుసంబంధితఉన్నత అధికారుల నుండి ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ధర్మవరం, యాడికి, సోమందేపల్లి, కదిరి, గోరంట్ల ప్రాంతాలలో చేనేత మాగ్గాలతో పాటు పవర్ లూమ్స్ ఉన్నాయి. ప్రతి నెలా వేలకు వేలు విద్యుత్ బిల్లులు చెల్లించలేక చేనేత కార్మికులు, పవర్ లూమ్స్ వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అమలు చేయడానికి నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయడంతో చేనేత కార్మికులు, పవర్ లూమ్స్ వారు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి విరాళం

– శ్రీ సంగమేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత లోకనాథ్



**కూడేరు మార్చి 27 మనంన్యూస్ :** స్థానికమండల కేంద్రంలోని కూడేరు గ్రామం నందు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయనూతన రథం నిర్మాణానికి కూడేరు గ్రామానికి చెందిన శ్రీ సంగ మేశ్వర స్కూల్ అధినేత లోకనాథ్ 25,555,రూపాయలు నగదును కుటుంబ సభ్యులతో కలిసి విరాళముగాఆలయ పూజారి మహే స్వామికి అందజేశారు, ఈ సందర్భంగా లోకనాథ్ మాట్లాడుతూ భక్తుల కొంగుబం గారమైన సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి, సంగమ్మ సంగమేశ్వరుడు యొక్క ఆశీస్సులతో ఉడతా భక్తిగా నగదును ఆలయ అభివృద్ధికి విరాళం అంద జేస్తున్నట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు, ఇంకా పెద్ద ఎత్తున దాతలు ఆలయఅభివృద్ధికిముందుకురావాలని శ్రీ సంగమేశ్వర స్వామి భక్తులను ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లోకనాథ్, ఆయన సతీమణి అనసూయ, కుమారుడు కోడలు హేమంత్, వందన, ఆయన బామరిదికూతురు భాస్కర్,ఉషారాణి ఆలయ పూజారి మహేష్ పాల్గొన్నారు.

# నేడు మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం



**కూడేరు మార్చి 27 మనంన్యూస్ :** స్థానిక మండలం కేంద్రంలోని కూడేరు నందు శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం కూడేరు. జోడు లింగాలైన పార్వతీ పరమేశ్వరులకు 28వ తేదీ శుక్రవారం మాస శివరాత్రి ప్రదోషకాలంలో అంటే సాయంకాలం వేళలో 4:30 నుండి స్వామివారికి 30 ద్రవ్యాలతో మరియు అన్నాభిషేకము మహాన్యాస ఏకవార రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుపబడును,నక్షత్ర దోషము, ఏడునాటి శని, జాతకాలకు అంతు దొరకని దోషాలు ఉన్న 11 మాస శివరాత్రులు భక్తాదులు పాల్గొని దోష నివారణ చేసుకోవచ్చునిమనశివపురాణాల్లో చెబుతున్నాయి. కావున భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆలయ అర్చకుడు మహేష్ స్వామి, ప్రవీణ్ స్వామి భక్తులకు తెలియజేశారు..

## వైభవోపేతంగా రాధ కృష్ణ దేవాలయానికి భూమి పూజ మహోత్సవం

**హిందూపురం టౌన్ మార్చి 27 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలో రాధా-కృష్ణ దేవాలయం నిర్మాణానికి గురువారం భూమి పూజా మహోత్సవము వైభవోపేతంగా జరిగింది. హిందూపురం పట్టణంలోని గుడ్డం ప్రాంతంలో ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోతున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ భూమి పూజ కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపికా వేణురెడ్డి,మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, వైకాపా నాయకులు హాజ య్యారు.అదే విధంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సలహాదారులు శ్రీనివాస రావు, పిఏ బాలాజీ, మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీ అనిల్ కుమార్, బేవినహళ్లి ఆనంద్,ప్రియాగంగాధర్, కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు వైర్లు వద్దచెట్లు కొమ్మలు తొలగించడంలో మరిచిన విద్యుత్ అధికారులు



**నంబులపూలకుంట మార్చి 27 మనంన్యూస్ :** మండల కేంద్రం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర కరెంటు వైర్లకి వేపుగా చెట్టు పెరగడం వలన వేసవి కాలంలో బలమైన గాలులు వీచే సమయం అలాంటప్పుడు ఈ గాలులకి చెట్లు కొమ్మలు విరగడం లేదా విద్యుత్ తీగ తాకిడికి విద్యుత్ వైర్ల వలన ప్రమాదాలు జరగవచ్చు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద మండల ప్రజలు రెవిన్యూ సమస్యల మీద ఎక్కువగా రావడం జరుగుతుంది అలాంటప్పుడు ఈ విద్యుత్తు వైర్లు వలన ప్రమాదాలు జరగవచ్చు అలాంటప్పుడు చెట్లకు కొమ్మలను తొలగించడం విద్యుత్ అధికారులు మరిచారు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఎమ్మార్వోకార్యాలయం వద్ద చెట్లు కొమ్ములు తొలగించి ప్రజలకు ప్రమాదంలో జరగకుండా ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పెనుకొండ బార్ అసోసియేషన్ కమిటీ ఎంపిక

**పెనుకొండ మార్చి 27 మనంన్యూస్ :** పెనుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. సీనియర్ న్యాయవాదులు ఎలక్షన్ ఆఫీసర్స్‌గానాగరాజు శివశర్మ నిర్వహించారు. పెనుకొండ బార్ అసోసియేషన్ కమిటీసభ్యులుఎకగ్రీవంగా ఎన్నికఅయ్యారు.ప్రెసిడెంట్‌గా వాల్మీకి శ్రీనివా సులు,వైస్ ప్రెసిడెంట్‌గా కురుబ అశ్వర్థ నారాయణ, జనరల్ సెక్రెటరీగా గొల్ల లక్ష్మీనారాయణ, ట్రెజరర్‌గా జావీద్ హుస్సేన్,జాయింట్ సెక్రటరీగా లాల్ సింగ్‌విక్రాంత్,లైబ్రరీ సెక్రటరీ గా బాలాజీ, ఈసీ మెంబెర్స్ గా నారాయణప్ప, నాగిరెడ్డి రాయల్, లీలారాణి,ఎన్నికయ్యారు. వీరు ఒక సంవత్సరము పాటు పదవిలోకొనసాగుతారు.నూతనంగాఎన్నికైన బార్ అసోసియేషన్ ను సీనియర్ న్యాయవాదులునాగరాజు,శివశర్మఅందరికీశాలువాలుపూలహారాలతో ఘనం గాసన్మానించారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులను వారిమిత్రులుతోటిన్యాయవాదులుకోర్టుసిబ్బంది అభినందనలు తెలియజేశారు.



# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అరాచక పాలన సాగుతోంది

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**అనంతపురం ట్రైన్ మార్చ్ 27 మనం న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అరాచక పాలన సాగుతుందని పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలను, మేధావులను, జర్నలిస్టులను తమ చెప్పు చేతల్లో పెట్టుకోవాలని చూస్తోందని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి మండిపడ్డారు. గురువారం ఉరవకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలనను ఆయన తూర్పారబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడ తెలుగుదేశం పార్టీకి ఎక్కడా మెజార్టీ సభ్యులు లేకుండా వైఎస్ఆర్సిపి జడ్పీటీసీలు, ఎంపీటీసీలను బెదిరించి పదవులను కైవసం చేసుకోవాలని చూస్తుందని విమర్శించారు. అధికారం చేపట్టి ఏడాది కాక మునపే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఈ ప్రభుత్వం పతనం కాక తప్పదని ఆయన చెప్పారు. ఉరవకొండ నియోజవర్గంలో కూడా మంత్రి పయ్యావుల కేశవ్ వైఎస్ఆర్సిపి నేతలను పోలీసుల ద్వారా వేధింపులకు గురి చేస్తున్నాడని ఎవరైతే ఆక్టివ్ గా ఉంటారో వారిని స్టేషన్ పిలిపించి పాత కేసులను తిరగదో దుతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము తీవ్రంగా ప్రతిఘనిచ్చే ప్రతిఘటించాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ ప్రెస్మీట్ లో వైస్సార్సీపీ నేతలు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో డిప్యూటి సెక్రెటరీ జనరల్‌గా ఎన్.రమణారెడ్డి

**అనంతపురం రూరల్, మార్చి 27, మనంన్యూస్ :** ఉపాధ్యాయ భవనం నందు 26వ తేదీ బుధవారం జరిగిన ఫ్యాప్టో సమావేశంలో ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు హృదయరాజు, ఎస్టీయూ సంఘం నుండి జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు ప్రతిపాదించగా ఎన్నికల పరిశీలకులు నీలూరు రమణా రెడ్డిని ఫ్యాప్టో డిప్యూటి సెక్రెటరీ జనరల్‌గా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా ఫ్యాప్టో డిప్యూటి సెక్రెటరీ జనరల్‌గా పని చేస్తున్న రమణా రెడ్డిని మరొక సారి రెండవ పర్యాయంగా డిప్యూటి సెక్రెటరీ జనరల్‌గా



ఎన్నిక చేయడం పట్ల జిల్లా సంఘం హర్షం వ్యక్తం చేసి రమణా రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులుకి రాష్ట్ర, జిల్లా, మండల ఎస్టీయూ నాయకులకు రమణారెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ తన పట్ల ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని నిత్యం ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ఫ్యాప్టో చైర్మన్, సెక్రెటరీ జనరల్, తోటి కార్యవర్గ సభ్యులతో కలిసి ఎల్లవేళలా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే దీర్ఘ కాలంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కోర్టు కేసులతో ఆగిపోయిన ఇంగ్లీష్ పదోన్నతుల కోసం మొదట ప్రాధాన్యతగా కృషి చేస్తానని తెలియజేశారు.

# బడి పిలుస్తోంది లఘు చిత్రానికి జాతీయ పురస్కారం

– తెలుగు వెలుగు హర్షం

**అనంతపురం. మార్చి 27 మనంన్యూస్ ప్రతినిధి:** బడికి వెళ్లాల్సిన ఆడపిల్లలను బలవంతంగా బాల్యవివాహాలకు బలి చేస్తున్న సంఘటనల ఇతివృత్తంగా అనంతపురము లఘుచిత్ర కళాకారులు నిర్మించిన “బడి పిలుస్తోంది” లఘు చిత్రానికి జాతీయ పురస్కారం లభించింది. ఎన్.హెచ్.ఆర్.సి. నిర్వహించిన పోటీలలో జాతీయ స్థాయిలో బడి పిలుస్తోంది లఘు చిత్రానికి ద్వితీయ బహుమతి లభించింది. న్యూఢిల్లీలోని ఎన్.హెచ్. ఆర్.సి భవన్ వేదికగా బుధవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో బడి పిలుస్తోంది లఘు చిత్రానికి పురస్కారంతో పాటు రు. 1.50 లక్షల నగదు బహుమతి లభించడం జరిగింది. ఇందుకు తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టివి. రెడ్డి, కె.అల్తాఫ్, యన్.కె.సి. సేవా సంస్థ అధ్యక్షులు కమలనాథ్ లు హర్షం వ్యక్తం చేశారు.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రెండు శతాబ్దాలుగా రాజా రామ్మోహన్ రావు, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి ఎందరో సంఘ సంస్కర్తలు పోరాడారు. బాల్య వివాహ నిరోధక ,నిషేధ చట్టాలు ప్రవేశపెట్టబడ్డాయి. అయినప్పటికీ నేటి ఆధునిక కాలంలో కూడా ఇంకా బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. ఎందరో చిన్నారుల భవిష్యత్తు మొగ్గ లోనే చిదిమి వేయ బడుతున్నాయి. అలాంటి సంఘటనల ఆధారంగా అనంతపురం వాసులు స్పందిస్తూ “బడి పిలుస్తోంది” పేరుతో అద్భుతమైన సందేశాత్మక లఘు చిత్రాన్ని నిర్మించారు.ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో పురస్కారం, ద్వితీయ బహుమతి రావడం అనంతపురం జిల్లాకు గర్వ కారణం. ఎన్.హెచ్.



ఆర్.సి.జాతీయచైర్‌పర్సన్‌జస్టిస్ రామసుబ్రహ్మణ్యం చేతుల మీదుగా లఘు చిత్ర నిర్మాత కె.పి. రాజు, దర్శకులు తరిమెల రాజు, డిఓపి లింగాల పవన్, సాకే సుధాకర్, శంకర్ రెడ్డిలు శ్రీపాద బహుమతితో పాటు రూ” 1.50.లక్షల నగదు పురస్కారాన్ని అందుకున్నారు. వ్యవస్థ మార్పు కోసం ఇలాంటి ఎన్నో సందేశాత్మక చిత్రాలు రావాలని మరెన్నో పురస్కారాలు అందుకోవాలని లఘు చిత్ర నటీనటులు కమలనాథ్, జార, పుష్పలత, ఎర్రగుంట దేవి, సంధ్యారాణి, సుధాకర్ లకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

## కల్లుమర్రి ఉప సర్పంచ్‌గా నరసన్న ఏకగ్రీవం



**మడకశిర, మార్చి 27,మనంన్యూస్:** మడకశిర మండలం, కల్లుమర్రి గ్రామపంచాయతీ వైస్ సర్పంచుగా కెపి నరసన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంపీడీఓ సోని బాయి, ఇంచార్జి ఇఓ ఆర్ డి నాగరాజు నాయక్, సర్పంచ్‌గంగమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుమర్రి ఉపసర్పచ్‌ఇటీవలేతనపదవికిరాజీనామాచేయడంతోప్రభుత్వం ఆదేశాలమేరకు గురువారం కల్లుమర్రిలో గురువారం పంచాయతీ ఉప సర్పంచ్‌గా వార్డు సభ్యులు నరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఉప సర్పంచ్‌గా ఎన్నికైన కెపి నరసన్న డిక్లరేషన్ ధ్రువీకరణ పత్రం అందించినట్లు ఎన్నికల అధికారి ఎంపీడీఓ తెలిపారు. కొత్తగా ఎన్నికైన ఉప సర్పంచ్ కు స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు, టిడిపి క్లస్టర్ ఇంచార్జి నాగరాజు, టిడిపి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేసారు. అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది,పంచాయతీ వార్డు సభ్యులు,నాయకులు,పాల్గొన్నారు.



## గార్లదిన్నెలో చలివేంద్రం ఏర్పాటు



**గార్లదిన్నె మార్చి 27 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సర్కిల్ నందు గురువారం చలివేంద్ర ఏర్పాటు చేసిన ఎంపీడీవో యోగానంద రెడ్డి ఈ కార్యక్రమంలోయు వో ఆర్ డి దామోదరమ్మ, పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ టిడిపి నాయకులు గుత్తా హరి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మార్చి 27 మనంన్యూస్ :** శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు క్యాంపు కార్యాలయంలో రూ.11,50,193 రూపాయల సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు.

## వైయస్సార్సీపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా చమలూరు రాజగోపాల్ ఎన్నిక



**గార్లదిన్నె మార్చి 27 మనంన్యూస్:** నా పైన నమ్మకముంచి నాకు వైఎస్ ఆర్సీపీ యస్ సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీఅధ్యక్షుడువైఎస్ జగన్మోహరెడ్డి కి ,యస్ సిసెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ బాబుకి ,మిథున్ రెడ్డి కి ,జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి కి ,సాకే శైలజానాథ్ కి జిల్లాలో నాకు పదవి రావడానికి సహకరిం చడా నికి ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవా దాలు. నాకుఅప్పగించినబాధ్యతలనుసక్రమంగా నిర్వర్తించి పార్టీ బలోపేతా నికి కృషి చేస్తాను. మరొక్కసారివైఎస్‌జగన్మోహ్‌రెడ్డిని ముఖ్య మంత్రి మీ చేసుకోవడానికి నా వంతు కృషి చేస్తాను అని చములూరు రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

### జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



**శెట్టూరు మార్చి 27 మనంన్యూస్ :** మండల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డుల గదిని కార్యాలయ భవనాలను పరిశీలించి వాటి స్థితి గతులను తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి ద్వారా ఆరతియ్యడంజరిగింది. భవనాల మరమ్మత్తులకు అవసరమైన నిధులు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అనంతరం సిబ్బంది వివరాలు పరిపాలన అంశాలపై కార్యాలయ సమీక్షించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమాలో ఆర్డీఓ వసంత బాబు డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ రెడ్డి ఆర్ఐ గోవింద్ రెడ్డి విఆర్ఓ లు యస్వంత్, వీరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వానికి ప్రతీక రంజాన్ మాసం

### నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 27మనం న్యూస్ :** దాతృత్వానికి ప్రతీక రంజాన్ మాసమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని నగరంలోని 42వ డివిజన్‌లో కార్పొరేటర్ రహంతుల్లా,43వ డివిజన్‌లో సయ్యద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా అందించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు. పేదలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న భావనతో రంజాన్ తోఫాలు అందించడం అభినందనీయమన్నారు. ఆయా కార్యక్రమాలలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రా రెడ్డి,డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,కార్పొరేటర్లు ఇషాక్,కమల్ భూషణ్, శ్రీనివాసులు,మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగజ్ ఘర్ రిజ్వాన్,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు కాకర్ల శీన,షేక్షావలి, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ అబ్దుల్ ,సయ్యద్ అమాన్, సయ్యద్ ఉమేరా, కిషోర్,రమణ షేక్ష,జహీర్, దాదు,రామచంద్ర,ఖాజా తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కుటుంబ సాధికార సారథులు నియామకంకు చర్యలు

### – టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



**గుడిబండ, మార్చి 27,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలమేరకు గ్రామాల్లో టిడిపి కుటుంబ సాధికార సారథులు నియామకంనకు చర్యలు చేపట్టినట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తెలిపారు. గుడిబండ మండలం తన స్వగ్రామమైన జమ్ములబండ గ్రామపంచాయతీ కేంద్రమైన జమ్ములబండలో గురువారం పాణంచాయతీ గ్రామాలకు చెందిన టిడిపి శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మూర్తి మొదట పార్టీ కార్యకర్తలకు టిడిపి సభ్యత్వ కార్డులను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జమ్ములబండ పంచాయతీలోని ప్రతి భూత్ లలో కుటుంబ సాధికార సారథు లు(కెఎస్-ఎస్)లను నియమించాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేవిదంగా కెఎస్‌ఎస్ సారథులు పాటు పడాల్సిందిగా ఆయన పార్టీ శ్రేణులకు పలు సూచనలు సలహాలు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ శ్రీనాథ్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, యూనిట్ భూత్ ఇంచార్జీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, డీలర్లు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రీ సర్వే కోసం గ్రామసభలు

**చిలమత్తూరు, మార్చి 27, మనంన్యూస్:** మండల పరిధిలోని వీరాపురం, గాండ్లదిన్నే రెవెన్యూ గ్రామాల రీ సర్వే కోసం ఆయా గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించినట్లు డిప్యూటీ తహసీల్దార్ బి.జగన్నాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ప్రజల అవగాహన కోసం ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో త్వరలో రీ సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్వే సమయంలో రైతులు వారి పొలాల వద్ద హాజరై సర్వే చేయించుకోవాలని కోరారు. భూ సమస్యలన్నీ ఈ రీ సర్వే ద్వారా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులందరూ సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని కోరారు. గ్రామసభ, ర్యాలీ కార్యక్రమాల్లో మండల సర్వేయర్ కోదండపాణి, గ్రామ రెవెన్యూ అధికారులు, విలేజ్ సర్వేయర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గుండుమలలో న్యాయ విజ్ఞానసదస్సుకు అనూహ్య స్పందన

### – అతిథులుగా సివిల్ కోర్టు జడ్జి ట్రైనీ డిఎస్పీ అర్బన్ సీఐలు

**మడకశిర, మార్చి 27,మనంన్యూస్:** మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన గుండుమలలోని కెజిబివి రెసిడెన్సియల్ పాఠశాల లో గురువారం మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడకశిర సివిల్ కోర్టు జడ్జి ఆర్. అశోక్ కుమార్, ట్రైనీ డిఎస్పీ ఉదయ పావని, మడకశిర అర్బన్ సీఐ ఎస్. నగేష్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు చట్టాలు పట్ల తెలుసుకోవడం కూడా ఎంతో అవసరమన్నారు. వివిధ చట్టాలుపట్ల వారు పలు సూచనలు, సలహాలు నిచ్చారు. ముఖ్యంగా ఫోక్స్ చట్టాలు విషయమై వారు విద్యార్థుల అర్థమయ్యేలా స్పష్టంగా వివరించారు. విద్యార్థులు భయం, భక్తితో క్రమశిక్షణతో కూడిన విద్యాబ్యాసం చేస్తూ తమ తల రాతలను మార్చుకుని జన్మనిచ్చి పెద్దలు చేసిన తల్లి, తండ్రులకు, విద్యను నేర్పే గురువులను



గౌరవిస్తూ మంచి ఉన్నత చదువులకు పాటు పడాల్సిందిగా వారు విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో అడ్వకెట్ గోపినాథ్, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైక్ సెట్‌ను బహుమతిగా ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులు




**అగళి, మార్చి 27 మనంన్యూస్** : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 2024-25 సంవత్సరం పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆ పాఠశాలలో గత కొన్నేళ్లుగా విద్యనభ్యసించి చివరిగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ముగించుకొని వెళుతున్న నేపథ్యంలో పాఠశాలకు జ్ఞాపకార్థంగా 6500 రూపాయలు విలువైన మైక్ సెట్ ను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులందరికీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరదరాజులు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎగ్గుల శ్రీనివాసులు



**అనంతపురం, మార్చి 27 మనం న్యూస్ ప్రతినిధి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి ఇప్పటి వరకూ పార్టీ జెండాయే ఎజెండాగా పెట్టుకొని జగన్మోహన్ రెడ్డికి సైనికుడిగా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న అనంతపురం జిల్లాకు చెందిన ఎగ్గుల శ్రీనివాసులుకు వైసిపి ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా అరుదైన అవకాశం లభించింది. దీనితో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి నేటి వరకు ఆయన పార్టీ అభివృద్ధి,విజయం కోసం పనిచేసారని, కనుకనే శ్రీనివాసులుకు తగిన గుర్తింపు లభించిందని ఆయన అభిమానులు అంటున్నారు. కాగా తన సేవలను గుర్తించి పార్టీ లో తనకు మంచి అవకాశం కల్పించిన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర నాయకులకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా వైసిపి అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ఎగ్గుల శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## పురంలో విస్తృతంగా కార్డెన్ - సెర్చ్ తనిఖీలు



**హిందూపురం టౌన్ మార్చి 27 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ పర్యవేక్షణలో వన్ టౌన్ పరిధిలోని గుడ్డం కాలనీలో సీఐ కె. జనార్ధన్ ఎస్ఐ, శ్రీధర్ ,స్పెషల్ పార్టీ పోలీసులు , సిబ్బంది గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు ఇళ్లను రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్మే నివాసాలను తనిఖీలు నిర్వహించారు.వాటితో పాటు లైసెన్సు లేని 3 ఆటోలు 5 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అనంతరంఅనుమానస్పద ఇళ్లల్లో తనిఖీలునిర్వహించారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు.గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనంచేసుకోవద్దని సిఐ సూచించారు. స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



# దద్దరిల్లిన కౌన్సిల్ సమావేశం...

– ప్రధానమైన అంశాలు దేవాలయాలు కూల్చివేత, త్రాగునీటి ట్యాంకర్ల చర్చలు..



**గుంతకల్లు మార్చి 27 మనం న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం దద్దరిల్లింది ఈ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ భవాని అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా పలు అంశాలపై మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ అజెండాను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సమావేశంలో వైఎస్ఆర్సిపి వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో దేవాలయాలను కూల్చివేయడమే టార్గెట్ గా మున్సిపల్ కమిషనర్ పని తీరు ఉందని ఇలాంటివి మున్సిపల్ కమిషనర్ మానుకోవాలని హెచ్చరించారు అదేవిధంగా నీటి సమస్యల నీళ్ల ట్యాంకర్లను పంపించమని అడిగితే కౌన్సిలర్ల పై మున్సిపల్ కమిషనర్ తిరగబడ్డం ఆయన ప్రవర్తన ఏ విధంగా ఉందనేది ప్రజలందరికీ అర్థమైంది అన్నారు. ఇలాంటి సమస్యల కూడా తీర్చలేకుంటే మున్సిపల్ కమిషనర్ ఏ విధంగా పని చేస్తున్నాడు అన్నది ప్రజలు గ్రహించాలన్నారు.టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్ వై.సుధాకర్ ముఖ్యంగా గుంటకల్ లో ఉన్నటువంటి దేవాలయాలపై చర్చించారు. పట్టణంలో దేవాలయాలను కూల్చే పనిగా పెట్టుకున్నాడని మున్సిపల్ కమిషనర్ పై మండిపడ్డారు. హిందూ దేవాలయాల అంటే కనీసం గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నాడని పట్టణంలో ఎన్నో రిజర్వ్ సైట్లో పెద్ద పెద్ద భవనాలు ఇతర మతస్తుల మందిరాలు కట్టుకున్నారని అయితే ఇతర మతస్తుల మందిరాలు కనపడవా హిందూ దేవాలయాలే కనపడుతున్నాయని ప్రశ్నించారు. ముందుగా రిజర్వ్ సైట్ స్థలాల్లో ఆక్రమించి కట్టుకున్న బిల్డింగులను కూల్చి వేసిన తర్వాత మాట్లాడండి అని అన్నారు అనంతరం వైసిపి కౌన్సిలర్ కురవ లింగన్న మంచినీటి విషయాలపై చర్చించారు.వేసవికాలం ఎండలు విపరీతంగా ఉండడంతో త్రాగునీటి కొళాయిలు ఐదు రోజులకు ఒకసారి వదలడంతో వార్డులో నీటి సమస్య మరింత పెరిగిందని నీటి సమస్యను తీర్చేందుకు నీటి ట్యాంకర్లను పంపించమని మున్సిపల్ కమిషనర్ని కోరగా మున్సిపల్ ఇంజనీర్ మున్సిపల్ కమిషనర్ ఇద్దరు కలిసి తనపై దాడికి దిగారని త్రాగునీటి సమస్యలు పరిష్కరించండి అని అడిగితే కౌన్సిలర్ల పై తిరగబడతారని ప్రశ్నించారు.కనీసం ప్రజా ప్రతినిధులను ఆలోచన కూడా లేకుండా దురుసుగా మాట్లాడుతూ తిరగబడడం చాలా బాధాకరమన్నారు. కసాపురం రోడ్లో ఉన్నటువంటి శివాలయాన్ని కూల్చివేయడం హనుమాన్ జయంతి రోజు ఆంజనేయ స్వామి ఫ్లెక్సీలను చింపి చెత్తబుట్టలో వేయడం చాలా బాధాకరమన్నారు.ఉన్నత చదువులు చదివి కమిషనర్ గా ఉండి ఇలాంటి మతకలాలలు సృష్టించడం పద్ధతేనాఅనిప్రశ్నించారు.ఉన్నతాధికారులు ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. ఈ సమా వేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ పాల్గొన్నారు



## జిల్లా ఎస్పీ ఆదేశాలతో శక్తి యాప్ సేవలు గురించి అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాల సిబ్బంది



**అనంతపురం క్రైమ్ మార్చి 27 మనంన్యూస్ :** అనంతపురం రూరల్ కళ్యాణదుర్గం అర్బన్ పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాలల ద్యార్థులకు అవగాహన కార్యక్రమం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ఈరోజు కళ్యాణదుర్గం కేజీబీవీ విద్యార్థులకు... అనంతపురం రూరల్ మండలం కాటిగానికాల్వ, కామారుపల్లి గ్రామాల్లోని మండల ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు వేర్వేరుగా ఆయా పోలీసు అధికారులు మరియు శక్తి టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి యాప్ డౌన్లోడ్, ఇన్స్టాల్ ల గురించి ఎస్సై మరియు శక్తి బృందాల సిబ్బంది అవగాహన చేశారు. ఈ సందర్భంగా శక్తి యాప్ సేవలు గురించి వివరించారు. మహిళలు విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయుధంగా పనిచేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు ఈ యాప్ ను ఫోన్లో డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. పలువురు విద్యార్థిని లకు ఆత్మ రక్షణపైఅవగాహనచేశారు. అదేవిధంగా... వేళల్లో శక్తి మొబైల్ యాప్ సేవలుతో పాటు డయల్ 100/112 ఉపయోగాలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లకు సమాచారం చేరవేసి పోలీసు సేవలు వినియోగించుకోవాలని సూచించారు. గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన చేశారు.



## తలసేమియా శస్త్రచికిత్స కోసం చిన్నారికి రూ.10 లక్షలు మంజూరు



– సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని అందజేసిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

– మంజూరు చేయించిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు

**ధర్మవరం మార్చి 27 మనం న్యూస్ :** తలసేమియా సమస్యతో బాధపడుతున్న చిన్నారి శస్త్రచికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. ధర్మవరం పట్టణంలోని సంజయ్ నగర్ కు చెందిన పిక్కిలి లక్ష్మీనారాయణ, పిక్కిలి రాజేశ్వరి దంపతుల కుమారుడు విష్ణుతేజ(02) ఏడాది నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు.. వైద్యుల సలహా మేరకు శస్త్రచికిత్స చేయించాల్సి ఉండగా ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఆశ్రయించారు. తమ కుమారుడి వైద్య చికిత్సకు సాయం చేయాల్సిందిగా కోరారు. హైదరాబాదులోని అమెరికన్ ఆంకాలజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారి శస్త్రచికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. కాగా గురువారం దీనికి సంబంధించిన మంజూరు పత్రంతో పాటు మంత్రి లేఖను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పట్టణంలోనితన ఎన్డీఏ కార్యాలయంలో ఆ చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ చిన్నారి శస్త్ర చికిత్సకు కావాల్సిన సహాయంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాల్సిందిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆసుపత్రి వారిని కోరడం జరిగిందన్నారు.ఆచిన్నారిశస్త్రచికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాల్సిందిగా మంత్రి ఆకాంక్షిస్తున్నారని హరీష్ బాబు తెలియ జేశారు. తమ చిన్నారి ప్రాణాలను నిలబెట్టడం కోసం రాష్ట్ర మంత్రిసత్యకుమార్ చేసిన సహాయానికి ఆ చిన్నారి తల్లిదండ్రులుఆయనకుకృతజ్ఞతలు తెలియజేశారు.

## మడకశిర అర్బన్ సీఐ నగేష్ బాబును సన్మానించిన బిజెపి శ్రేణులు

**మడకశిర, మార్చి 27,మనంన్యూస్:** మడకశిర అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్. నగేష్ బాబును గురువారం స్థానిక పోలీసు స్టేషన్ లో బిజెపి శ్రేణులు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర అర్బన్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణకు తమవంతు బాధ్యతగా సహకరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖర్, లంకెప్ప, బాను దాష్, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మసముద్రంలో నూతన బోరు వేసి నీటి సమస్యను తీర్చిన టిడిపి నాయకుడు



**కనేకల్ మార్చి 27 మనంన్యూస్ :** మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అదేశాల మేరకు వేసవికాలం ను దృష్టిలో ఉంచుకుని నీటి సమస్య తలెత్తకుండా గురువారం మందస్తుగా నూతనంగా తాగునీటి బోరు వేసి నీటి సమస్యను తీర్చిన ఆ గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు నెట్టికల్లప్ప కుమారుడు రఘు. ఆ గ్రామంలోని కొత్తఊరు నందు గల ఎంతో ప్రసిద్ధిగాంచిన కింద పీర్ల మసీదు( లింగారెడ్డి స్వామి)కు ప్రతి గురువారం భక్తులు పెద్ద ఎత్తున సందర్శించి స్వామివారిని దర్శించుకుంటారు. అలాంటి పవిత్రమైన మసీద్ సమీపంలో బోరు వేసిన నేపథ్యంలోప్రజలుహర్షంవ్యక్తంచేస్తూటీడీపీ నాయకుడు నెట్టకల్లప్ప కుమారుడు రఘునుఅభినం దించారు.అలాగే ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఒక బోరు వేయించారు.ఆ గ్రామంలో రెండు చోట్ల 2 తాగు నీటి బోర్లను వేయించినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాజాపీర, బిటి. వన్నూరుస్వామి, పవన్, దూదేకుల అల్లిపీర,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న వ్యాన్ బోల్తా..

– పలువురు ఉపాధ్యాయులకు గాయాలు





**ధర్మవరం మార్చి 27 మనంన్యూస్** : ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని బత్తలపల్లిమండలజడ్పిహైస్కూలు,నల్లబోయినపల్లిపాఠశాలనుండి ఉపాధ్యాయులతో వెళుతున్న మినీవ్యాన్ గురువారం సాయంత్రం బత్తలపల్లి వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ముగ్గురు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలయ్యాయి.మరో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన ఉపాధ్యాయులను చికిత్స నిమిత్తం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలియగానే మండల విద్యాశాఖ అదికారులు చాముండేశ్వరి, సుధాకర్‌నాయక్‌లుఆర్డిటిఅస్పత్రికి చేరుకున్నారు. సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప వెంటనేఎం.ఈ.ఓ లకు ఫోన్ చేసి ప్రమాద సంఘటన గురించిఆరాతీసారు.గాయపడిన వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.





# అనంతపురంలో ఘనంగా హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

రామ్ చరణ్ అభిమాన సంఘ జిల్లా అధ్యక్షుడు హుస్సేన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**అనంతపురం సిటీ ప్రతినిధి, మార్చి 27 మనం న్యూస్ :** గ్లోబల్ స్టార్ సినీ హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత మరియు రాంచరణ్ యువశక్తి శ్రీ రవణం స్వామి నాయుడు గారి ఆదేశాల మేరకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా నగరంలో రక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. అనంతపురం నగరంలోని శ్రీ బాలాజీ రెసిడెన్సి లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు భవాని రవికుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రామ్ చరణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 70 మంది మెగా అభిమానులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమా హుస్సేన్ మాట్లాడుతూ మెగాస్టార్ తనయుడుగా చలనచిత్ర పరిశ్రమలో రామ్ చరణ్ నూతన ఒరవడి సృష్టించారని తెలిపారు. ఆయన ఇలాగే ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, భవిష్యత్తులో చిత్ర పరిశ్రమలోఉన్నతశిఖరాలకుఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ చిరంజీవి అభిమానులు చలపతి, చంద్రమౌళి, సురేష్, శామీర్, షామీర్, శేషాద్రి, గిరీ, రామంజి, వంశీ, చరణ్, కిషోర్, వెంకీ, సంపత్, వరుణ్, అంబేద్కర్ నగర్ నాగేంద్ర, సాయి చరణ్ పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలు

**కణేకల్ మార్చి 27 మనం న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం లోని కనేకల్ మండల ఎంపీపీ స్థానానికి, రాయదుర్గం మండలం వైస్ ఎంపీపీ స్థానానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గతంలో రాయదుర్గం మండలం వైస్ ఎంపీపీ సత్యనారాయణ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ మేరకు రాయదుర్గం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో వడ్రేవన్నూరు గ్రామ ఎంపీటీసీ అరుణ్ కుమార్ ను ఎంపీపీగా ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అరుణ్ కుమార్ ను ఎంపీపీగా బి. ఎన్. హళ్ళి ఎంపిటిసి లక్ష్మి ప్రతిపాదించగా, జంజూరం పల్లి గ్రామ ఎంపిటిసి సురేష్ ను ప్రతిపాదించారు.ఎన్నికల నిర్వహణ అధికారిగా శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం అరుణ్ కుమార్ కు ఎంపీపీగా నియామక పత్రాన్ని అందజేశారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని కనేకల్ మండలంలో గతంలో గణిగెర ఎంపీటీసీగా ఎన్నికై ఎంపీపీగా ఉన్న సంధ్య వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేయడంతో ఎంపిపి ఎంపీపీ స్థానానికి ఎన్నికలు అనివారమయ్యాయి. గురువారం కనేకల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలకు ఎన్నికల నిర్వహణ అధికారిగా జిల్లా డిస్టిక్ రిజిస్టర్ భార్గవ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. గరుడచెడు గ్రామ ఎంపీటీసీగా ఉన్న వండ్రయ్యను ఎంపీపీగా,వైస్ ఎంపీపీ లీలావతి ప్రతిపాదించగా తుంబిగనూరుఎంపీటీసీ జయరామ్ ఆమోదించారు.దీంతో వండ్రయ్యను ఏకగ్రీవంగా ఎంపీపీగా ఎన్నుకున్నారు.ఆయామండలకేంద్రాల్లో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. రెండు మండలాల్లో నిర్వహించిన ఎన్నికల్లో వైసిపి ఎంపీటీసీ సభ్యుల అధికంగా ఉండడంతో కనేకల్ ఎంపీపీ స్థానాన్ని, రాయదుర్గం మండలం వైస్ ఎంపీపీ స్థానాన్ని వైసీపీపార్టీ సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమంలో మండలప్రజాపరిషత్‌కార్యాలయ సిబ్బంది, రెవిన్యూసిబ్బంది,పోలీసులుతదితరులు పాల్గొన్నారు.



## నాటుసారా నిర్మూలనే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయాన్ని పరిశీలించిన డిప్యూటీ కమిషనర్



**తనకల్లు, మార్చి 27 (మనంన్యూస్):** తనకల్లు పరిధిలోని పరకువాండ్లపల్లి లో ఉన్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయానికి గురువారం డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ శ్రీ నాగమద్దయ్య, మరియు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్ ఇంటెండెంట్ శ్రీరామ్, ఇన్స్పెక్షన్ కి రావడం జరిగింది. అనంతరం నమోదైన నేరాలు వివరాలు తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలను తొందరగా డిస్పోషల్ చేయాలని ఆదేశాలు జారీ చేసినారు.డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని అమలు చేసి తనకల్లు స్టేషన్ ప్రాంతంలో నాటు సారాయి నిర్మూలించాలని సూచించారు. తనకల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత ఐదు సంవత్సరాల నుండి నాటుసారే విక్రేతలను స్థానిక తాసిల్దారు వద్ద బైండోవర్ చేపించాలని సూచించారు. నాటు సారాయి తయారీ రవాణా మరియు ఇతర రాష్ట్రాల మద్యాన్ని ఎక్కడికక్కడ కట్టడి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ మారితిరావు,ఎస్సై జిలానిబాషా, సిబ్బంది పాల్గొన్నారు.

## సజావుగా గుడిబండ వారపు పశువులసంత కూరగాయల సంత బహిరంగ వేలం పాట

**- గత ఏడాదికన్న ఈసారి మేజర్ గ్రామ పంచాయతికి పెరిగిన ఆదాయం**

**గుడిబండ, మార్చి 27,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన వారపు పశువుల సంత, వారపు కూరగాయల సంత,బస్ స్టాండ్ దినసరి సంతల బహిరంగ వేలం పాట సజావుగా జరిగింది. స్థానిక సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్ అధ్యక్షతన, ఎంపీడీఓ గంగాధర్, ఇఓఆర్డి నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రకాష్ సమక్షంలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో వారపు పశువుల సంత మందలపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి రూ 67- 10 లక్షలుకు దక్కించుకోగ, అదే విధంగా కూరగాయల వారపు సంత రూ2-80లక్షలకు గుడిబండకు చెందిన పురుషోత్తం అనే వ్యక్తి దక్కించుకొగా, బస్టాండ్ దినసరి సంత రూ 2- 04 లక్షలకు గుడిబండకు చెందిన నటరాజ్ అనే వ్యక్తులు దక్కించుకున్నారు. మూడు వేలం పాటలకు కలిపి మొత్తం రూ 71- 94 లక్షలు గుడిబండ పంచాయతికి ఆదాయం వచ్చినట్లు ఈవోఆర్డి నాగరాజునాయక్,పంచాయతీకార్యదర్శిప్రకాష్ లు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది వేలం పాటలో గుడిబండ పంచాయతికి బాగానే ఆదాయం పెరగడంతో పంచాయతీ ప్రజలు తమ హర్షం వ్యక్తం చేయడం విశేషం.



